# కరీమాబాద్‌లో జన జాతర



వాయిస్ టుడే, నవంబర్ 19, వరంగల్ జిల్లా బ్యూరో: వరంగల్ తూర్పు నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్...

వరంగల్ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ 32వ డివిజన్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి డప్పు చప్పులతో పూలు జల్లుతో ఎమ్మెల్యే నరేందర్‌కు ఘన స్వాగతం పలికారు. వాడవాడనా మహిళలు బొట్టు పెట్టి పెద్ద ఎత్తున ఆశీర్వదించారు.

కరీమాబాద్ సుభాష్ విగ్రహం వద్ద మొదలైన ప్రచారం ఎస్ఆర్ఆర్ తోట జంక్షన్,గుడిసె బడి సర్కిల్,భగత్ సింగ్ నగర్,జ్యోతి కాలనీ,బిరన్నకుంట, దసరా రోడ్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతథులుగా ఎంపి పసునూరి దయాకర్, డిప్యూటీ మేయర్ రిజ్వానా షమిం మసూద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని మాట్లాడుతూ...

-వరంగల్ తూర్పు నియోజకవర్గం అంటేనే 90 శాతం నిరుపేదలు ఉండే ప్రాంతం

- గత పాలకులు ఈ ప్రాంతాన్ని విస్మరిస్తే నేను భుజాన ఎత్తుకొని ఈ ప్రాంతాన్ని అభివృద్ధి దిశగా తీసుకుపోతున్నాను

- కాంగ్రెస్ అభ్యర్థికి గతంలో ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాం మరి వారు చేసిన అభివృద్ధి ఎక్కడుంది

- వంచనగిరి వర్ధన్నపేటలో మకాం వేసేవారికి వరంగల్ తూర్పు నియోజకవర్గ గోసలు ఎం తెలుస్తాయి

- కరోనా కష్టకాలంలో తోడుగా లేనివారు నేడు మన అభివృద్ధికి ఏం సహకరిస్తారు

-మీ కష్టాల్లో నేనున్న,వరదలు వస్తే నేనున్నా, కరోనాలో నేనున్నా,మీకు ఆపద వచ్చిన ప్రతిసారి మీకు అండగా ఉన్న,నిరంతరం ప్రజల్లో ఉన్నా

- ఈ కాంగ్రెస్ బిజెపి అభ్యర్థులు ప్రజల్లో లేరు,మన ఆపతిలో లేరు ఎప్పుడు మనకు కనిపించలేదు కానీ నేడు ఎన్నికలు వస్తున్నాయని వస్తున్నారు.

-ఆలోచించి నిర్ణయం తీసుకోండి

-అభివృద్ధి చేస్తున్న నన్ను ఆశీర్వదించండి


-4100కోట్ల అభివృద్ధి పనులు మీ కళ్ళముందు ఉన్నాయి,మీ రోడ్లు మోరీలు తలతలా మెరుస్తున్నాయి

-ఎన్నికల అనంతరం మహిళలకు నెలకు 3వేలు భృతి అందిస్తాం,400వందలకు గ్యాస్,ప్రతి ఒక్కరికి బీమా, సన్నబియ్యం,ఆరోగ్య శ్రీ ద్వారా 15లక్షల వరకు వైద్యం,ముసలవ్వలకు, వికలాంగులకు పెన్షన్ పెంపు ఇలా పేదలను ఆదుకునే విదంగా కేసీఆర్ మ్యానిఫెస్టో రూపొందించారు

కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించండి మరింత సేవ చేస్తా.

ఈ సందర్భంగా ఎంపీ పసునూరి దయాకర్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆరే తెలంగాణకు శ్రీ రామ రక్ష అని కేసీఆర్ నాయకత్వంలో బ్రహ్మాండమైన తెలంగాణలో అభివృద్ధి,సంక్షేమ పాలన నడుస్తుందని కాంగ్రెస్ వాళ్ళని నమ్మితే మళ్ళీ పాత రోజులు వస్తాయి రైతులు నీళ్ల కోసం కరెంట్ కోసం గోస పడాలి ప్రతి ఇంటికి మంచి నీరు ఇచ్చిన ఘనుడు కేసీఆర్, వరంగల్ తూర్పులో ఎమ్మెల్యే నన్నపునేని గొప్పగా అభివృద్ధి చేసారు ప్రజల కోసం అహర్నిశలు శ్రమించే నాయకుడు నరేందర్. మరోమారు నరేందర్‌ను ఆశీర్వదించండి అండగా ఉంటారు.

## 34,వ డివిజన్ లో కాంగ్రెస్ ప్రచారం



వరంగల్, నవంబర్ 19 (వాయిస్ టుడే) : గ్రేటర్ వరంగల్ 34, వ డివిజన్ లో కాంగ్రెస్ నాయకులు శమంతుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు వరంగల్ తూర్పు కాంగ్రెస్ అభ్యర్థి కొండ సురేఖ గెలుపే లక్ష్యంగా ఇంటింటి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శమంతుల శ్రీనివాస్ మాట్లాడుతూ డివిజన్ లో ప్రజల నుండి భారీ స్పందన వస్తుందని టిఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాలకు అన్యాయం జరిగిందని యువతను మత్తులో ముంచిందే తప్ప ఉద్యోగ ఉపాధి %శ్రీ% అవకాశాలు కల్పించలేదని ఉన్నత విద్యార్హతలు కలిగిన యువకులు రోడ్డున పడ్డారని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉంటారన్నారు. కాంగ్రెస్ పార్టీ అందించే 6 గ్యారంటీలు ప్రజలందరికీ అందజేస్తారన్నారు ఎమ్మెల్యే నరేందర్ వరంగల్ తూర్పుకు చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు ఎమ్మెల్యే అనుచరుల కుటుంబాలే బాగుపడ్డాయి అన్నారు. కార్యక్రమం లో గణిపాక అంజమ్మ, రావుల విజయ, రామచందర్, రాధిక, రజిత, పట్టురీ సుధాకర్, డాక్టర్ వెంకన్న, శామంతుల కిరణ్, అంకం సత్యం మధు వర్మ, దేవరాజ్ గజ్జల లింగమూర్తి,బిల్లా కళ్యాణ్, పాల్గొన్నారు.

## పార్టీల ను వీడి బిఆర్ఎస్‌లో భారీ చేరిక



తొర్రూర్, వాయిస్ టూడే నవంబర్ 19: తొర్రూర్ మండలం లోని అమ్మాపురము గ్రామాని కి చెందిన బిఎస్ పి కాంగ్రెస్,బిజెపి పార్టీల నుండి నాయకులు,యువకులు గ్రామ, పంచాయతీ, సర్పంచ్, కడెం.యాకయ్య, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు, ముద్దం వీరారెడ్డి, ఎంపిటిసి-1,డి.ఉప్పలయ్య, టి.వీరభద్రరావు, కడారి.జయసింహారెడ్డి ల ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శ్రీ ట్రస్ట్ హెల్త్ చైర్మన్ మాజీ ఎంఎల్ఏ నెమరుగొమ్ముల సుధాకర్ రావు సమక్షం లో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు.వారికి గులాబీ కండువాలు కప్పి సాధారం గా పార్టీ లోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎన్ సుధాకర్ రావు మాట్లాడుతూ., బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అభివృద్ధి,సంక్షేమ పథకాల కు ఆకర్షితులై,పార్టీ లో చేరు తున్నారని అన్నారు.ఈ సార్వత్రిక ఎన్నికల లో మూడవ సారి బిఆర్ఎస్ పార్టీ అధికారం లోకి,రావడం, ఖాయమని, పాలకుర్తి లో అత్యధిక మెజార్టీ తో ఎర్రబెల్లి దయాకర్ రావు ను గెలిపించాలని కోరారు.పార్టీ లో చేరిన వారు బిఎస్ పి మండల ఉపాధ్యక్షుడు గూడేల్లి కృష్ణమూర్తి,నాయకులు కందుకూరి రవి,గూడెల్లి చింటూ, డొనుక సైదులు, బ్రహ్మయ్య,సందీప్,శ్రీకాంత్, యాకాంబ్రం కాంగ్రెస్ పార్టీ మహిళా సంఘం అధ్యక్షురాలు బానోత్ కౌంసల్య,బిజెపి యూత్ నాయకుడు కళ్యాణి సైదులు,ఎల్ఐసి తూర్పాటి లక్ష్మణ్, కడెం.సైదులు, తూర్పాటి సంజయ్,గంధం సునిల్ ఉన్నారు.

## ఎన్నికల్లో బిజెపి, బి.ఆర్.ఎస్, ఎం.ఐ.ఎంను ఓడించండి

### సిపిఐ ఎం.ఎల్ ప్రజాపంథా వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి



వరంగల్, నవంబర్ 19 (వాయిస్ టుడే) : దేశంలో మత రాజకీయాలను చేస్తూ, దేశవిశ్చిన్నంకు పూనుకుంటూ, ఫాసిస్టు విధానాలను అమలు చేస్తున్న బి.జె.పి.ని, జంటగా నడుస్తున్న బి.ఆర్.ఎస్, ఎం.ఐ.ఎం పార్టీలను నవంబర్ 30న జరిగే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించాలని, అలాగే ప్రజాస్వామిక వాదులను, ప్రగతిశీల శక్తులను గెలిపించాలని సి.పి.ఐ. ఎం.ఎల్ ప్రజాపంథా వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి ప్రజలకు పిలుపును ఇచ్చారు.

ఆదివారం వరంగల్ జిల్లా కేంద్రంలోని ఖిలా వరంగల్ పడమర కోట చమన్ సెంటర్ లో సి.పి.ఐ. ఎం.ఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో బిజెపి, బి.ఆర్.ఎస్, ఎం.ఐ.ఎం, పార్టీలను ఓడించాలని కోరుతూ వాల్ పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది. నేడు తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికలు మతోన్మాదఫాసిజం ఒకవైపు ప్రజాస్వామిక, ప్రగతిశీల శక్తుల మధ్య జరుతున్నాయని అన్నారు. మోడీ, కేసీఆర్ ల బంధం రహస్య ఒప్పంధాల బంధం అని ఈ ఇద్దరి వల్ల రాష్ట్రం అంతిమంగా దేశం అదోగతి పాలు అవుతుంది అన్నారు. మోడీ తమ ఫాసీజంతో మేధావుల్ని, కళాకారులను నిర్భంధించి జైల్లో పెడుతున్నారు అన్నారు. కేసీఆర్ రాష్ట్రంలో తన నియంతృత్వ పోకడాలతో ప్రశ్నించే వారిని జైలు కు పంపుతున్నాడరు. ఓట్లప్పుడూ తిట్టుకోవడం, తర్వాత కల్సుకోవడం బి.జె.పి,ఎం.ఐ.ఎం ల విధానం అన్నారు. బి.జె.పి,ఎం.ఐ.ఎం లు మతం అడ్డుపెట్టుకొని, బి.ఆర్.ఎస్ ప్రాంతీయతత్వాన్ని అడ్డుపెట్టుకొని జనం మధ్య తగాదాలు పెడుతూ తమ రాజకీయ వ్యామోహం, ధనదాహంను తీర్చుకుంటున్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ లో నీళ్లు, నిధులు, నియామకాలు లేవు అని అందుకే నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. సంక్షేమ పథకాలు అంటేనే గులాబీ కార్యకర్తలకే అన్నట్టు, అనైతికంగా చెశారు అన్నారు. తెలంగాణ ప్రజలు చైతన్యంతో అలోచించ వలసిన అవసరం ఉంది అన్నారు. కార్యక్రమంలో సిపిఐ ఎం.ఎల్ ప్రజాపంథా వరంగల్ డివిజన్ కార్యదర్శి బొట్ల రాకేష్, జిల్లా నాయకులు పసునూరి రాజు, మైదం పాణి, డివిజన్ నాయకులు సాబిరీకానీ మోహన్, బాబు , సతీష్, కుమార్, ఎల్లయ్య, రాజన్న, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర అభివృద్ధి బిఆర్ఎస్ తోనే సాధ్యం

- కారు గుర్తుకు ఓటు వేసి... కావాల్సినంత అభివృద్ధి చేసుకుందాం....
- 14వ డివిజన్ పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే అరూరి....
- ఘన స్వాగతం పలికిన ప్రజలు, పార్టీ శ్రేణులు....



వాయిస్ టుడే, వర్ధన్నపేట : వర్ధన్నపేట నియోజక వర్గం గ్రేటర్ వరంగల్ 14డివిజన్ పరిధిలోని ఏనుమముల, ఎస్సార్ నగర్, సుందరయ్య నగర్, ఎంటీఆర్ నగర్, రెడ్డిపాలెంతో పాటు పలు కాలనీలలో బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 14వ డివిజన్లో ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్బంగా పార్టీ శ్రేణులు, మహిళలు, ప్రజలు ఎమ్మెల్యే గారికి డప్పు చెప్పుళ్లు, కోలాటాలు, బతుకమ్మలు, మంగళ హరతులతో ఘన స్వాగతం పలికారు.

అనంతరం ఎమ్మెల్యే అరూరి రమేష్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ తెలంగాణ రాష్ట్రంలో ఓట్లు అడిగే హక్కు కాంగ్రెస్ కు లేదనీ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ చెప్పే వారంటీ లేని గ్యారెంటీ కార్డును ప్రజలు నమ్మవద్దని తెలిపారు. గతంలో ఎన్నో ఏండ్లు పరిపాలించిన కాంగ్రెస్ హయాంలో మంచినీరు, కరెంటు, మౌలిక సదుపాయాలు ఎందుకు కల్పించలేకపోయిందో ఒకసారి ప్రజలు ఆలోచించాలని అన్నారు. ఆచరణకు సాధ్యం కానీ హామీల పేరుతో ఓట్లు దండుకోవాలని చూస్తున్న కాంగ్రెస్ కు డిపాజిట్లు కూడా రాకుండా ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్పాలని తెలిపారు. బాధ్యతాయుతమైన బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోతోనే ప్రజలకు భరోసా అన్నారు. మన సమస్యలు మనమైతేనే పరిష్కరించు కోగలుగుతాం, మన కారు గుర్తుకు ఓటేసి మన సారును గెలిపించుకొని మరింత అభివృద్ధి చేసుకుందామని అన్నారు. తనను మరోసారి ఎమ్మెల్యేగా ఆదరిస్తే ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి కెసిఆర్, కేటీఆర్ ల సహకారంతో వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తూర్పటి సులోచన సారయ్య, డివిజన్ ప్రెసిడెంట్ ముదుసు నరసింహ, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా...!

హనుమకొండ (వాయిస్ టు డే) : హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో 29వ డివిజన్ లోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు దత్తు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి ప్రభుత్వ చీఫ్ విప్ మరియు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ పార్టీ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, ఏ కష్టం వచ్చినా నేనున్నానని అన్నారు. ఇంతకుముందు బిఆర్ఎస్ పార్టీలో ఉన్న వారికి ఏ విధంగానైతే అవకాశాలు వస్తున్నాయో మీకు కూడా అవకాశాలు వచ్చే విధంగా వారితో సమానంగా చూస్తానని అన్నారు. అన్ని కమిటీలలో ఇప్పుడు చేరిన వారికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాలలో గణనీయమైన అభివృద్ధి సాధించిందని కేసీఆర్ నాయకత్వంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో నెంబర్ వన్ గా నిలిచిందని అన్నారు.అభివృద్ధి,సంక్షేమ పథకాలను చూసినటువంటి యువత పెద్ద ఎత్తున పార్టీలో చేరడం సంతోషకరమని అన్నారు. పార్టీ వారికి సరైన గుర్తింపునిస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో 29వ డివిజన్ అధ్యక్షులు కొడకండ్ల సదాంత్, సీనియర్ నాయకులు ముత్యాల మహేందర్ పాల్గొనగా ప్రసాద్, శేషు,కిషోర్, కృష్ణ దిలీప్ కుమార్,రాజు తో పాటు 50 మంది పార్టీ లో చేరారు.




## నిరుద్యోగ యువత కు భరోసా కల్పించే పార్టీ కే సంపూర్ణ మద్ధతు

తొర్రూర్ వాయిస్ టూడే నవంబర్ 19: నిధులు, నియామకాల పేరా ఎంతో మంది నిరుద్యోగుల ను కార్మికలోకాన్ని, రైతు బంధు పేరా భూమి లేని నిరు పేదల ను,కర్షకుల ను దళిత బందు పేరా, దలితుల ను మోసం చేస్తూ, భూకబ్జా కు పాల్పడుతున్న పాపిస్ట్ బిఆర్ఎస్ పార్టీ కి ఈ ఎన్నికల లో ఓటు అనే వజ్రా యుధం తో బుద్ది చెప్పాలని ఎవరైతే తెలంగాణ రాష్ట్రం లో నిరుద్యోగుల యోగ క్షేమాల గురించి అలోచించి అధికార%శీ% లో లేక పోయిన అధికారం లోకి రాగానే ఉద్యోగ భర్తీ కి నోటిఫికేషన్ తేది లను విడుదల చేసిన పార్టీ కి అధిక మెజారిటి,తో,గెలిపించాలని ,అదే విధంగా పాలకుర్తి నియోజక వర్గం లో సంక్షేమం పేరు తో ఇందిరగాంధీ ప్రభుత్వం లో పంచిన అసైన్డ్ భూముల ను వ్యవసాయ రైతుల నుండి తీసుకొని రైతుల ను ,నిరుద్యోగుల ను మోసం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ కి కూడ తగిన బుద్ది చెప్పాలని ఈ నియోజక వర్గ నిరుద్యోగుల తరుపున ఈ రాష్ట్రం లో ఉండ బడిన నిరుద్యోగుల తరుపున డిమాండ్ చేస్తున్నాను.బచ్చలి రాజేందర్ నిరుద్యోగ జాక్ తొర్రూర్,మండల,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో బిజెపికి బిగ్ షాక్



పరకాల(వాయిస్ టుడే) పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండలంలో బిజెపికి బిగ్ షాక్ తగిలింది మండలంలోని పెంచికలపెట సొసైటీ డైరెక్టర్ కోడూరి రమేష్, ఆత్మకూరు వార్డు మెంబర్ రేవూరి శ్యాంసుందర్ రెడ్డి బిజెపి కి రాజీనామా చేస్తూ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ బి.ఆర్ఎస్ నాయకులు ఉప సర్పంచ్ వంగాల స్వాతి భగవాన్ రెడ్డి,సొసైటీ అధ్యక్షులు కంది శ్రీనివాస్ రెడ్డి,కో ఆప్షన్ అంకుస్,ఎంపిటిసి బీరం రజనీకర్ రెడ్డి ఆధ్యర్యంలో పరకాల బి.ఆర్.ఎస్. పార్టీ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి గారి సమక్షంలో బి.ఆర్.ఎస్.లో చేరారు.వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.పరకాలలో బిజెపి ఖాళీ, కాంగ్రెస్ కతం అవ్వడం ఖాయం గులాబీ జెండా ఎగురవేయడం ఖాయమని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బి.ఆర్.ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైన్ షాప్ తెరిస్తే ఊరుకునేది లేదు



వాయిస్ టుడే వరంగల్: సాయిబాబా గుడి సమీపంలో వైన్ షాప్ తెరవబోతున్నారని.. తమకు సమాచారం వచ్చిందని, అయితే ఈ ప్రాంతంలో వైన్ షాప్ తెరిస్తే ఊరుకునేది లేదని రుద్రమాంబ నగర్ మహిళలు, యువత హెచ్చరించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు, యువకులు మాట్లాడుతూ.. సాయిబాబా గుడి సమీపంలో నూతనంగా వైన్ షాప్ తెరవబోతున్నారని తమకు సమాచారం వచ్చిందన్నారు. అయితే ఈ వైన్ షాపు గుడికి సమీపంలో, పాఠశాలకు సమీపంలో తెరవనున్నట్టు తెలిసిందన్నారు. ఈ ప్రాంతంలో వైన్ షాప్ తెరిస్తే మహిళలకు, గుడికి వచ్చే భక్తులకు, పాఠశాలలకు వెళ్లే స్కూల్ విద్యార్థులతో పాటుగా అన్ని వర్గాల వారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే యువత మద్యం మత్తులో మునిగిపోతున్నదని చెప్పారు. ఈ ప్రాంతంలో ఉన్నవి చాలావన్నట్టు కొత్త వైన్ షాపుల ఏర్పాటు చేయడమేంటని ప్రశ్నించారు.

అన్ని వర్గాల వారికి ఇబ్బందికరంగా మారే ఈ వైన్ షాప్ ఏర్పాటును అన్ని వర్గాల వారు ముక్తకంఠంతో వ్యతిరేకించాలన్నారు. వైన్ షాప్ ఏర్పాటు కాకుండా చర్యలు తీసుకోవాలని, లేకుంటే నిరసనలు ధర్నాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ ప్రాంతంలో వైన్ షాప్ ఏర్పాటు చేయొద్దని జిల్లా కలెక్టర్ కు, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కు, ఎక్సైజ్ సూపర్డెంట్ కు, ఎక్సైజ్ సీఐ కి, స్థానిక పోలీస్ స్టేషన్లో వినతి పత్రం లు అందజేశామన్నారు. ఈ ప్రాంతంలో వైన్ షాప్ తెరవకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, ఈ షాప్ ఏర్పాటను అన్ని వర్గాల వారు వ్యతిరేకించాలన్నారు. షాప్ ఏర్పార్టును వెంటనే విరమించుకోవాలని లేదంటే మరిన్ని నిరసన కార్యక్రమాలు చేపడతామని వారు పేర్కొన్నారు.

## మీ అమూల్యమైన ఓటును కమలం గుర్తుకు వేసి నన్ను గెలిపించండి

### డాక్టర్ కంభంపాటి ప్రతాప్

నర్సంపేట 19 నవంబర్ (వాయిస్ టుడే) నర్సంపేట ప్రచారంలో భాగంగా బిజెపి వరంగల్ రోడ్డు లోని పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ప్రచారాన్ని నిర్వహించిన బిజెపి వరంగల్ ఉపాధ్యక్షులు, నర్సంపేట నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి కంభంపాటి ప్రతాప్ నెక్కొండ రోడ్ లోని రాంనగర్, నెహ్రూ నగర్ ద్వారకపేట్, కమ్మరి బొంద, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ రోడ్, టీచర్స్ కాలనీల్లో పర్యటించి భారతీయ జనతా పార్టీకి ఓటు వెయ్యాలని ప్రజలను కోరారు.

అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ నర్సంపేట నియోజకవర్గంలో గత పాలకుల చరిత్ర చూసినట్లయితే అవినీతి తప్ప అభివృద్ధి లేదని అన్నారు. ఒకసారి ఆ గత పాలకుల అఫిడవిట్లో చూసినట్లయితే వారిపై ఉన్న కేసులు వారు చేసిన అక్రమలు ఉన్నాయి. మచ్చలేని వ్యక్తిగా ప్రజల శ్రేయస్సును కోరే వ్యక్తిగా ఒక విద్యావంతుడిగా మీ మధ్యకు వస్తున్నాను, మీ అమూల్యమైన ఓటును కమలం గుర్తుకు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నాను అన్నారు.